
శుభమస్తు      శ్రీరస్తు      అవిఘ్నమస్తు




# చతుర్థాగ్ని యుక్త సమూఢ పౌణ్డరీక మహాయాగము





## ఆహ్వానము



**వేదోఽఖిలోధర్మమూలమ్      యజ్ఞాఃకళ్యాణహేతవః      ధర్మోవిశ్వస్యజగతఃప్రతిష్ఠా**

**పౌణ్డరీకమ్ ఋద్ధికామః**

దక్షిణామ్నాయ శ్రీ శృఙ్గేరీ శారదా పీఠం ఉభయ జగద్గురువుల ఆశీరనుగ్రహములతో; అవధూత దత్త పీఠము,మైసూరు పీఠాధిపతులు,శ్రీ పుష్పగిరి పీఠము పీఠాధీశులు,ఉడుపి పెజావర అధోక్షజ మఠం పీఠాధిపతులు, కూడలి శృఙ్గేరీ మహా సంస్థానము పీఠాధిపతులు, పూర్వామ్నాయ శ్రీ గోవర్ధనమఠం పూరీ శఙ్కరాచార్యుల వారికీ విన్నవించి; కలియుగదైవము శ్రీవేఙ్కటేశ్వరస్వామివారి అనుగ్రహముతో, శ్రీ కంచి కామకోటి మఠం పీఠాధిపతుల వారి ఆశీరనుగ్రహములతో

**యజ్ఞ దీక్షితులు -** బ్రహ్మశ్రీ దెందుకూరి వేంకటేశ్వర దీక్షితులు గారు (సప్త సోమసంస్థలు, ద్విసాహస్ర, త్రిసాహస్ర చయనములపై మహావ్రత, వ్యూఢ పౌణ్డరీకాది అనేక శ్రౌత యజ్ఞములను అనుష్ఠించియున్నవారు)

వైదిక రీతిలో దేశములో, ప్రపఞ్చములో ఋద్ధి (అష్టైశ్వర్య సంపదలు-development/prosperity) ఆవశ్యకత ఉన్నందున, బ్రహ్మీభూతులైన సద్గురువులు శ్రీశ్రీ జ్ఞానానందతీర్థ స్వామి వారి శత జయంతి సందర్భముగా వారి ఆశయము ప్రకారము, శ్రీరాముని పట్టాభిషేకానంతరము శ్రీరాముని చేత అనుష్ఠింపబడిన, ప్రస్తుత కాలములో అనుష్ఠింపదగిన, **ఋద్ధి**ని కలిగించేదైన శ్రేష్ఠమైన సోమయాగము - **పౌణ్డరీకయాగము** ను

| | |
|---|---|
| స్థలము | కొవ్వూరు దగ్గరి **పెదవాడపల్లి బ్రాహ్మణరేవు - అఖండ గౌతమీ తీరం వద్దనున్న పుష్కర ఘాట్ వద్ద** |
| కాలము | శ్రీ శోభకృత్ ఫాల్గుణ శుక్ల సప్తమీ (తే.సా.శ. 16.03.2024) నుండి శ్రీ క్రోధి చైత్ర శుక్ల చతుర్దశి (తే.సా.శ.22.04.2024) వరకు |

జరుగు బృహత్తర **చతుర్థాగ్ని యుక్త సమూఢ పౌణ్డరీక యాగము** ను రామరాజ్య స్థాపనాలక్ష్యంలో భాగంగా భావించి అనుష్ఠింప సఙ్కల్పించారు - **కావున**

## ఆస్తిక మహాజనులకు విజ్ఞప్తి

ఏమనగా ఈ యజ్ఞ వైశిష్ట్యములను **యజ్ఞోహి శ్రేష్ఠతమం కర్మ, పౌణ్డరీకమృద్ధికామః (ఆశ్వలాయన శ్రౌత సూత్రము 10.4.1), పౌణ్డరీకాశ్వమేధాభ్యాం వాజపేయేన చాఽసకృత్ । అన్యైశ్చ వివిధైర్యజ్ఞైః అయజత్ పార్థివర్షభః॥(వాల్మీకీయ శ్రీమద్రామాయణము 6.128.95),సామవేదీయ తాణ్డ్య మహాబ్రాహ్మణము 22.18 లను** ప్రమాణము గా కలదిగా ఎఱిగి - నాలుగవ సారి 3000 ఇష్టకలతో చేయబడు శ్యేన(గరుడ)చితి పైని అగ్నిలో సమూఢ పౌణ్డరీక యాగము జరుగనున్నది కాన ఇందులో పాల్గొని,యథాశక్తి సహాయము, సహకారము - అఙ్గబలము,అర్థబలము,వాగ్బలము, తపోబలములను అందిస్తూ స్వర్ణ,ఆజ్య,వస్త్ర,ధన-ధాన్యాదులు సమర్పించి, యజ్ఞమందు జరుగు **అన్న సమారాధన**కు తోడ్పడి, మరే ఇతర రీతిలోనైనా యజ్ఞభావనా వ్యాప్తికై తోడ్పడి యజ్ఞేశ్వర అనుగ్రహాన్ని పొంద ప్రార్థన.

## కార్యక్రమము

శ్రీ శోభకృత్ ఫాల్గుణ శుక్ల సప్తమీ (తే. సా.శ. 16.03.2024) నుండి శ్రీ క్రోధి చైత్ర శుక్ల చతుర్దశి (తే. సా.శ. 22.04.2024) వరకు సమూఢ పౌణ్డరీక యాగము

శ్రీ శోభకృత్ ఫాల్గుణ శుక్ల సప్తమీ,శనివారము (సా.శ. 16.03.2024 ) : గురువందనము - గణపతి పూజ - యాగ సఙ్కల్పము - త్రైధాతవీయేష్టి - ఋత్విగ్వరణము - మధుపర్కము - ఉఖాసంభరణము - వాయవ్య యాగము - ప్రవర్గ్య(ఘర్మ) సంభరణము - దీక్షా ధారణము - ఉఖ్యాగ్ని సంపాదనము - సనీహారము

శనివారము సా.శ. 16.03.2024 నుండి బుధవారము, సా.శ. 27.03.2024 వరకు 12 రోజుల యాగ దీక్ష – ఉఖ్యాగ్ని ధారణ

బుధవారము, సా.శ. 27.03.2024 సాయంత్రము - యాగశాల ప్రవేశము

గురువారము, సా.శ. 28.03.2024 - గార్హపత్యేష్టక నిర్మాణము - ఉపధానములు - ప్రాయణీయ యాగము - సోమక్రయణము - ఆతిథ్య యాగము - అగ్నిమానము – సువర్ణ రుక్మాదుల ఉపధానము-పురుషసూక్త ధ్యానము-ఇష్టకోపధానము ఆరంభము

గురువారము, సా.శ. 28.03.2024 – సోమవారము సా.శ. 08.04.2024 వరకు పన్నెండు రోజులు - ఇష్టకోపధానములు

సోమవారము, సా.శ. 08.04.2024 చివరి ఇష్టక పై రుద్రహోమము చమకము - వైశ్వానరేష్టి - అగ్నీషోమీయ యాగము - వసతీవరీగ్రహణము

సా.శ. 09.04.2024 -సా.శ.14.04.2024- సుత్యాహస్సులు ఆరంభము - షడహం-(ప్రథమాహస్సులు-సంవత్సరాది సుత్య)-ప్రతిరోజు సౌమ్యచరువు (యజ్ఞ పాయసము)

సా.శ. 15.04.2024 – సా.శ. 17.04.2024 - ఛందోమాలు (24 + 44 + 48 = 116) – ప్రతి రోజు సౌమ్యచరువు

గురువారము, సా.శ. 18.04.2024 - గోతమ చతుష్టోమం - సౌమ్యచరువు

శుక్రవారము, సా.శ. 19.04.2024 - విశ్వజిత్ అతిరాత్ర యాగము -సౌమ్యచరువు

శనివారము, సా.శ. 20.04.2024 - ఆశ్విన శస్త్రము - అవభృథ స్నానము - ఉదయనీయ – ఆమీక్ష – పాత్నీవత యాగము – గృహప్రవేశము - వైష్ణవీ పూర్ణాహుతి - ప్రకృతి - పునః త్రైధాతవీయేష్టి

ఆదివారము, సా.శ. 21.04.2024 - సౌత్రామణి - అవభృథ స్నానము

శ్రీక్రోధి చైత్ర శుక్ల చతుర్దశీ సోమవారము, సా.శ. 22.04.2024 – వేద సభ - ఆశీర్వచనము

యాగము జరుగు సమయంలో యజ్ఞశాల బయటనున్న ఆవరణ ప్రదేశంలో యజ్ఞవిశేషాలను తెలుపటంతో పాటుగా అనేక ధార్మిక – సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసే ప్రయత్నము జరుగుచున్నది.

యజ్ఞ సమాప్తి తరువాత అక్కడ నిర్మించిన శ్యేనచితి పై గరుడారూఢ శ్రీమహావిష్ణువు (శ్రీకృష్ణ) మందిరము యజ్ఞ చిహ్నముగా నిర్మించాలని సఙ్కల్పము.

చతుర్థాగ్ని యుక్త సమూఢ పౌణ్డరీక యాగ సేవా సమితి, ధర్మాధారా ట్రస్టు ( www.dharmadhara.org/cspyaga)

**విరాళాలు పంపవలసినది**:

Bank A/c Name: DHARMADHARA Current A/c No. 50200084134150
IFSC: HDFC0000562 BRANCH: BARKATPURA (or) UPI: 7093125081@hdfcbank

**వివరాలకు సంప్రదించండి:** +91 9246659293 (యజమాని) / +91 9908209173 (Signal) / +91 7382990835 (WhatsApp)

**విరాళాలు ఇచ్చిన దాతలు పై నంబర్లకు తెలియజేసి తగు రశీదు పొంద ప్రార్థన**

**కర్తా కారయితా చైవ ప్రేరకశ్చానుమోదకః । సుకృతే దుష్కృతే చైవ చత్వారః సమభాగినః ॥**